ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం
భారతీయ భాషా సంస్థ
(మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ & ఉన్నత విద్యాశాఖ, భారత ప్రభుత్వం)
మానసగంగోత్రి, బి.ఎం. ఆసుపత్రి ఎదురుగా, హుణుసూరు రోడ్, మైసూరు – 570006
प्राचीन तेलुगु विशिष्ट अध्ययन केंद्र
भारतीय भाषा संस्थान
CENTRE OF EXCELLENCE FOR STUDIES IN CLASSICAL TELUGU
Central Institute of Indian Languages,
(Ministry of Human Resource Development, Dept. of Higher Education, Govt. of India)
Manasagangotri, Mysore - 570 006.
Fax No.0821-2515032
Project Director: 0821-2345100/Office: 2345309 E-mail: classicaltelugucenter@gmail.com

No. CESCT/Estt-10/2018-19 17.10.2019

# తెలుగు సిరి

(అర్ధవార్షిక తెలుగు పరిశోధన పత్రిక)

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, భారతీయ భాషా సంస్థ, మైసూరు.

తెలుగులో ప్రామాణిక పరిశోధన పత్రికను ప్రారంభించాలని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నిర్ణయించింది. అందులో భాగంగా **"తెలుగు సిరి"** (అర్ధవార్షిక తెలుగు పరిశోధన పత్రిక) అనే పేరుతో ద్విభాషా పత్రికను ముద్రణ, మృదుప్రతుల (Soft copy) రూపంలో తెలుగు పాఠకలోకానికి అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నాం. అత్యున్నత ప్రమాణాలతో వచ్చే వ్యాసాలను "తెలుగు సిరి" ప్రోత్సహిస్తుంది. ఈ మహాయజ్ఞం నిరంతరం కొనసాగడానికీ, పత్రిక ప్రామాణికంగా ఉండడానికీ తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతుల్లో నిష్ణాతులైన పరిశోధకులను తమ పరిశోధన వ్యాసాలను పంపాల్సిందిగా సవినయంగా కోరుతున్నాం.

యు.జి.సి. ఇటీవల రూపొందించిన "కేర్" (CARE – Consortium for Academic and Research Ethics) నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆమేరకు తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి మొదలైన అంశాల్లో లోతైన పరిశోధన

వ్యాసాలతో కూడిన పత్రిక(అర్ధవార్షిక పత్రిక)ను ప్రజలకు అందించాలనే సదాశయంతో మీ ముందుకు తెస్తున్నాం. తెలుగు పాఠకలోకం మా ఈ ప్రయత్నాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాం.

భారతీయ భాషా సంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా 13.07.2019 ఉదయం 11.00 గం.లకు భారత ఉపరాష్ట్రపతి మాన్యశ్రీ ఎం. వెంకయ్య నాయుడుగారు ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం తెలుగు పరిశోధన పత్రిక "తెలుగు సిరి" అర్ధవార్షిక పత్రిక తొలి సంచికను ఆవిష్కరించారు.

## శైలీపత్రం

**రచయితలకు సూచనలు:**

1. రచనలు సొంతమై ఉండాలి. ఇతర గ్రంథాలనుండి తీసుకున్నచోట ఆధారం చూపాలి.

2. పరిశోధకులు పంపే వ్యాసాలు ఆధునిక ప్రామాణిక భాషలోనే ఉండాలి. వాక్యాలశైలి సూటిగా, స్పష్టంగా ఉండాలి.

3. వ్యాసాలు తెలుగు భాషా సాహిత్యాలు, చరిత్ర, సంస్కృతి, తత్త్వశాస్త్రం, జానపద విజ్ఞానం వంటి వాటికి సంబంధించిన అంశాల్లో ఉండాలి.

4. అవసరమైనచోట అధఃసూచికలుగాని, అంత్యసూచికలుగాని ఇవ్వాలి. ఆధారగ్రంథాలను వివరాలతో సహా ఇవ్వాలి.

5. వ్యాసకర్తలు యూనికోడ్ ఖతి (ఫాంట్)లో టైప్ చేసి, తప్పులు సరిచూసి పంపాలి. తప్పులతో ఉన్న వ్యాసాలను అంగీకరించడం కుదరదు. టైప్ చేసి వర్డ్, పిడియఫ్ రూపాల్లో పంపాలి.

6. పరిశోధన ప్రమాణాలను అనుసరించి, కొత్త విషయాలను వెలుగులోకి తెచ్చే వ్యాసాలకు ప్రాధాన్యం ఉంటుంది. గతానుగతికంగా ఇప్పటి వరకూ చాలామంది చెప్పిన విషయాలపై తిరిగి రాసిన వ్యాసాలు అంగీకరించబడవు.

7. అనువాదమైతే మూల రచన వివరాలు, మూల రచయిత అనుమతి తప్పనిసరిగా తెలియజేయాలి.

8. ఉత్తమ పరిశోధన ప్రమాణాలను పాటించాలి. పరిశోధన ప్రమాణాలు, ప్రామాణికతను పాటించిన వ్యాసాలే ముద్రణకు తీసుకుంటాం.

9. రచనలు తమ స్వంతమనీ, మునుపెక్కడా ప్రచురించలేదనీ, వేరే పత్రికల వద్ద పరిశీలనకు లేదనీ రచయితలు హామీపత్రం ఇవ్వాలి.

10. వ్యాసాలను ముద్రించే విషయంలో సంపాదకులదే తుది నిర్ణయం. నిపుణుల కమిటీ పరిశీలనకు లోబడి వ్యాసాల ఎంపిక జరుగుతుంది.

11. రచయితలు, కార్యవర్గ సభ్యులకు ఎలాంటి పారితోషికం లేదు.

12. ఇతర వివరాలకు ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రాన్ని సంప్రదించగలరు.

ఈ పత్రికను అత్యున్నత ప్రమాణాలతో తీసుకురావాలనుకుంటున్నాం. మా ఆకాంక్షను అర్థం చేసుకుని రచయితలు సహకరించగలరు. పత్రిక ప్రామాణికతను పెంచేలా "తెలుగు సిరి" రెండవ సంచికలో ప్రచురణార్థం మీ విలువైన వ్యాసాలను 30.11.2019 లోగా పంపాల్సిందిగా మనవి.

ప్రచురణకోసం మీ వ్యాసాలను ఈ కింది చిరునామా / ఈ–టపా కు పంపగలరు.


సంచాలకులు,

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం,

భారతీయ భాషా సంస్థ,

బి.ఎం. ఆసుపత్రి ఎదురుగా, హుణసూరు రోడ్, మైసూరు – 570006. కర్నాటక.

ఈ–టపా: telugusirijournal@gmail.com

Project Director,

Centre of Excellence for Studies in Classical Telugu (CESCT),

Central Institute of Indian Languages,

Hunsur Main Road, Near B. M. Hospital,

Mysuru - 570 006, Karnataka.

Email: telugusirijournal@gmail.com

(https://www.ciil.org)


ఇట్లు

డి. మునిరత్నం నాయుడు 18/X/2019

ఆచార్య డి. మునిరత్నం నాయుడు

ప్రాజెక్టు డైరెక్టర్,

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం,

మైసూర్.

★★★